అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అందరి సహకారంతో..

మరింత అభివృద్ధి..!

మహబూబ్‌నగర్ అభివృద్ధితో పాటు జీవనోపాదులు కల్పిస్తాం : రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్



శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్,నవంబరు 19 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ పట్టణ ప్రజలకు ఇక్కడే జీవనోపాధి కల్పిస్తామని, నైపుణ్యాలు అభివృద్ధి చెందే విధంగా నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి మహబూబ్‌నగర్ పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ. 4 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఒక్కొక్కటి రూ.148 లక్షల వ్యయంతో చేపట్టిన వన్‌టౌన్, అశోక్ థియేటర్ చౌరస్తా జంక్షన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 50 లక్షల వ్యయంతో క్లాక్‌టవర్ నుండి అశోక్ థియేటర్ చౌరస్తా పెద్ద డ్రైన్ వరకు చేపట్టనున్న సెంట్రల్ మీడియన్ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పద్మశాలి భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రూ. 14 లక్షల 50వేల వ్యయంతో బండ్లగేరిలో నిర్మించిన మహిళా కమ్యూనిటి భవనాన్ని ప్రారంభించారు. అంతేకాక వీధి వ్యాపారుల కోసం రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన దుకాణ సముదాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు మహబూబ్‌నగర్ పట్టణం గతంలో మట్టతో, దుర్గంధంతో ఉండేదని, హైదరాబాద్ తరహా, ఇతర దేశాలలో మాదిరి కూడళ్లను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో భాగంగా జంక్షన్ల అభివృద్ధితో పాటు, రహదారులను విస్తరించామని, అయితే రహదారుల విస్తరణ తర్వాత కూడా కొంత మంది రహదారిపైకి వచ్చి భవనాలను నిర్మించుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పట్టణంలో పర్యవేక్షిస్తూ ఇలాంటి వాటిని ఆపాలని ఆదేశించారు. అందరు కలిస్తేనే మహబూబ్‌నగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని, అందువల్ల అందరు సహకరించాలని ఆయన కోరారు. పట్టణంలో అభివృద్ధితో పాటు, ప్రజలకు జీవనోపాధి కల్పించి ఇక్కడే ఉపాధి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరు వలస వెళ్లకుండా ఉన్న చోటనే ఉపాధి కల్పిస్తామని, ఇందుకు గాను నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను నెలకొల్పుతామని తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ముడా కూడా ఏర్పాటైనందున ఇప్పుడిప్పుడే ముడా నిధులు కూడా రానున్నాయని, ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీకి రూ. 100 కోట్లతో పట్టణంలో అభివృద్ధి పనులు చేపడతామని, ఆయా ప్రాంతాలలో పర్యటించి అవసరమున్న చోట అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, ముడా ఛైర్మనన గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, కౌన్సిలర్లు రామ్‌లక్ష్మణ్, గోవింద్,రవికిషన్‌రెడ్డి, తిరుమల రోజా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

వనపర్తి ఆర్డీఓ కార్యాలయాన్ని

పున:ప్రారంభించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19 ప్రభాతవార్త: వనపర్తి రాజస్వ మండలాధికారి కార్యాలయ భవనం రికార్డుల నిర్వహణ, సిబ్బంది సౌకర్యార్థం మరమ్మత్తులు, నిర్మాణ పనులు పూర్తి చేసి, పున:ప్రారంభం చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్మెన్ లోన్‌నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాషతో కలిసి ఆయన పున:ప్రరంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీఓ గా వనపర్తి బాధ్యతలు స్వీకరించిన ఎస్.పద్మావతి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్డీఓ కార్యాలయం రికార్డుల నిర్వహణ, సిబ్బంది సౌకర్యార్థం మరమ్మత్తులు నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవడం జరిగిందని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాగా ఏర్పడిన అనంతరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఒక్కరికి సేవలు అందేలా అధికారులు విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

ఆర్డీఓ గా బాధ్యతలు తీసుకున్న పద్మావతిని అభినందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

రికార్డుల గదిని పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్..

అమరచింత,నవంబర్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి రవికుమార్ యాదవ్ శనివారం జిల్లా కేంద్రంలో మంత్రిని కలిసి ఆత్మకూర్ మన్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరు కావాలని ఆమె మంత్రిని కోరారు. ఆత్మకూర్ మున్సిపల్ అభివృదిఆ్ధ గురించి చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ కమిషనర్ బీఎన్‌కె రమేష్, టీఆర్ఎస్ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు రవి కుమార్ యాదవ్, ఉన్నారు.

మంత్రిని కలిసిన ఆత్మకూర్ మున్సిపల్ చైర్‌పర్సన్

ఈ నెలలోనే నర్సింగ్

కళాశాల ప్రారంభం

డిసెంబర్ నుండి తరగతుల ప్రారంభం

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నవంబరు 19 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్‌కు నర్సింగ్ కళాశాల మంజూరి అయినట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ నెలలోనే కళాశాలను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. డిసెంబర్ నుండి నర్సింగ్ కళాశాలలో తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ స్వరాజ్యలక్ష్మిలతో నర్సింగ్ కళాశాల ప్రారంభంపై సమీక్షించారు. ప్రస్తుతానికి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి భవనంలోని పై భాగంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. నర్సింగ్ కళాశాలకు త్వరలోనే పక్కా భవన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందుకుగాను గతంలోనే భూమిని కూడా సేకరించి ఉంచినట్లు తెలిపారు. మొదటి బ్యాచ్‌లో 60 మందితో ప్రారంభం కానున్న మహబూబ్‌నగర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో భవిష్యత్తులో అవసరమైన అన్ని వసతులను కల్పించడంతో పాటు, మరింత మంది చదువుకునే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. సాధ్యమైనంత త్వరగా నర్సింగ్ పిజి కళాశాల కూడా తీసుకువస్తామని మంత్రి వెల్లడించారు. జిల్లాలో గతంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అరకొర వసతులతో డాక్టర్లు, నర్సుల కొరతో ఇబ్బందులతో ఉండేదని, ప్రస్తుతం ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలను మెరుగుపరిచామన్నారు. కరోనా సమయంలో కూడా ఇక్కడే అందరికి చికిత్స అందించడమే కాకుండా, ఆక్సిజన్ ప్లాంటును, ఆక్సిజన్ సిలిండర్లను తయారు చేసే యూనిట్‌ను నెలకొల్పామని, ఐసిఐ పడకలను ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య పరంగా మహబూబ్‌నగర్ జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు.

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

ఆదర్శ మున్సిపాలిటీగా

అలంపూర్‌ను మారుస్తా..

రూ. 8 కోట్ల 50 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

ఇటిక్యాల,నవంబరు 19 ప్రభాతవార్త : పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తానని పట్టణంలో ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు మరింత కృషి చేస్తానని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం అన్నారు. శనివారం అలంపూర్ పట్టణంలో రూ.8 కోట్ల 50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అబ్రహాం, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ మనోహరమ్మతో కలిసి శంకుస్థాపన, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలంపూర్ మున్సిపాలిటీలోని 10వార్డులలో రూ. 5 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, రూ.3కోట్ల 50లక్షలతో సెంట్రల్ డివైడర్, లైటింగ్ ఏర్పాటు పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అబ్రహాం ప్రజలకు వివరించారు. అలంపూర్ పట్టణాన్ని ఆదర్శంగా రూపురేఖలు మార్చి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని అలాగే మిని పార్కుల ఏర్పాటు చేపడతామని ఆదర్శ మున్సిపాలిటీ జాబితాలో అలంపూర్ రావడం దానికి సహకరించిన అలంపూర్ పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరితహారం ఇతర అనేక రకాల సంక్షేమ పథకాలను అన్ని వర్గల ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి బాటలో కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు డా. అజయ్, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ శాఖ అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు

కట్టుదిట్టమైన చర్యలు..

నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట,నవంబరు 19 ప్రభాతవార్త : శనివారం ఉదయం కలెక్టరేట్‌లో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మాగనూరు తహసిల్దార్, పోలీస్ ఆర్డీఓ, మైన్స్ అధికారులతో ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాకు వచ్చే ఆదాయంలో అధిక శాతం రెవెన్యూ ఇసుకనుంచే వస్తుంది కాబట్టి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మేరకు ఇసుక అందుబాటులో ఉండేవిధంగా చూడాలని ప్రజల గృహావసరాలకు ఇబ్బందులు రావద్దన్నారు. మక్తల్, మాగనూరు నుంచే అధిక శాతం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అందువల్ల ఈ రేచ్‌లకు సంబంధించిన రెవెన్యూ, పోలీస్‌తో పాటు మైన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అనుమతులు పొందిన వారికి తగిన ధృవీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని రోడ్డుపై టిప్పర్‌లు నడుస్తున్నా వాటిని ఆపి ధృవీకరణ పత్రాలు పరిశీలించాలన్నారు. గృహావసరాలకు ఇసుక అవసరమైన వారు మన ఇసుక, మన వాహనం వెబ్‌సైట్‌లో అనుమతులు తీసుకోవాలని సూచించారు. తీసుకున్న అనుమతుల కంటే ఎక్కువ ఇసుకను తరలించినట్లయితే పోలీస్ అధికారులు సీజ్‌చేసి తహసిల్దార్ కార్యాలయానికి తరలించాలని అనంతరం మైనింగ్ అధికారులు జరిమానాలు విధిస్తారన్నారు. అవసరమైన చోట చెక్‌పోస్టులను పెట్టి సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి అరికట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎడి మైన్స్ విజయ్‌కుమార్, వీరస్వామి ఆర్టీఓ, సత్యనారాయణ డీఎస్పీ, మక్తల్, మాగనూరు తహసిల్దార్లు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

శ్రీశైలం స్వామికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే

కెటిదొడ్డి,నవంబరు 19 ప్రభాతవార్త : కెటిదొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామానికి శనివారం శ్రీశైలం స్వామి విచ్చేశారు. కర్ణాటక నుండి పాదయాత్ర పూర్తి చేసుకుని తెలంగాణకు రావడం జరిగింది. స్వామి వారికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పూలమాల వేసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం దేవాలయంలో భక్తుల సౌకర్యం కోసం స్వామివారు ఒక గదిని నిర్మాణం చేయాలని అడగడంతో వారి మాట ప్రకారం నావంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాటక మండలి మాజీ చైర్మన్ శివకుమార్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, కౌన్సిలర్ దౌలు, సింగిల్‌విండో డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి, ధరూర్ మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్, తెరాస పార్టీ నాయకులు ప్రభాకర్‌గౌడ్,నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సైన్సుఫేయిర్ లో ప్రసంగిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

విద్యార్థులు కొత్త విషయాలపై..

ఆసక్తి కనబరచాలి..!

జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19 ప్రభాతవార్త: శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి చెందినప్పుడే మూఢవిశ్వాసాలు అంతమవుతాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలో సూర్య చంద్రా ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 50వ జవహర్‌లాల్ నెహ్రూ వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనలో భాగంగా జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2022-23 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాషతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ప్రతి అంశానికి ఒక ప్రాతిపాదిక ఉండాలని, క్రిమి కీటకాల నుండి సైన్సు పుట్టిందని, మనుషులు నిప్పును పుట్టించడం జరిగిందని, నాగలితో వ్యవసాయం ఎలా చేయాలో కొనుగొన్నారు అని ఆయన అన్నారు. ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త విషయాలను కనుగొంటున్నారని, ప్రతి ఒక్కరు ఆ దిశగా కొత్త విషయాలు కనుగోనడంలో ఆసక్తి చూపాలని ఆయన సూచించారు. బాల్యంలో ఆరు సంవత్సరాల వరకు 80%మెదడు వికసిస్తుందని ఆయన సూచించారు. ప్రపంచంలో రాఫెల్ యుద్ధ విమానాలు కేవలం ఫ్రాన్స్‌లో తయారు చేయడంలో ముందున్నదని విజ్ఞానశాస్త్రం మరింత అభివృద్ధి చెందాలంటే శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని విద్యార్థులకు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి అవసరమైన అంశాలపై కొత్తగా ఆలోచించాలని, కొత్త పరిశోధనలు చేయాలని, ప్రశ్నించే తత్వం అలవరుచుకోవాలని ఆమె సూచించారు. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో 283మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు వచ్చినప్పుడు, ఉపాధ్యాయులు వాటిని శాస్త్ర పరిజ్ఞానం ద్వారా వివరించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి థామస్ అల్వా ఎడిసన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని చిన్న చిన్న తప్పిదాలకు కృంగిపోకుండా విద్యార్థులు అనుకున్నది సాధించే వరకు కృషి చేసి విజయం సాధించాలని ఆమె అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శన ప్రాంగణానికి కల్పనా చావ్ల అని నామకరణం చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, డీఈఓ రవీందర్, జిల్లా సైన్సు అధికారి శ్రీనివాసులు, అన్ని మండలాల ఎంఈఓలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్రం మరింత అభివృద్ధి చెందినప్పుడే మూఢవిశ్వాసాలు అంతమవుతాయి.. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. విద్యార్థులు థామస్ అల్వా ఎడిసన్ ను ఆదర్శంగా తీసుకోవాలి.. జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ బాష

మాట్లాడుతున్న కలెక్టర్

సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్న విద్యార్థులు

సైన్సులో పాల్గొన్న జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు

పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

● ఎంపీ పోతుగంటి రాములు

కల్వకుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త: అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన బొడికే సరితకు మంజూరైన రూ.14వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యుడు రాజుకు ఎంపీ రాములు క్యాంప్ ఆఫీస్‌లో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహాయనిధి ఎంతో పారదర్శకంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, సరిత పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం

ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

కొల్లాపూర్, నవంబరు 19 ప్రభాతవార్త: హైదరాబాద్‌లో బిజెపి సీనియర్ నాయకులు, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడిచేసి వారి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు దేవుడి విగ్రహాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన ఎమ్మెల్సీ కవిత అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి, బిజెవైఎం ఆధ్వ ర్యంలో కెసిఆర్, కవిత దిష్టిబొమ్మ లను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మూలె భరత్ చంద్ర మాట్లాడుతూ తెరాస అధికారంలోకి వచ్చిన నాటే రాష్ట్రంలో అరాచక పాలనకు బీజం పడింద న్నారు. లిక్కర్ స్కాంలో ప్రమేయంతో రాష్ట్ర పరువు తీసిన ముఖ్యమంత్రి బిడ్డ కవిత తన ఉనికి కోసం ప్రజల మనిషి, ప్రజాప్రతినిధి అరవింద్ ఇంటిపై విచక్షణ కోల్పోయి, అహంకారంతో దూషించడం ఆమె విజ్ఞతను ప్రతిబింబిస్తోందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ ఎస్ అరాచకాలను సృష్టిస్తుందని, దానికి పోలీసులు వంత పాడుతూ బాధితులనే బెదిరిస్తున్నారని అన్నారు. స్వయానా ఒక ఎంపికే ఈ పరిస్థితి ఉంటే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మరో నయా నిజాంగా కెసిఆర్ తన అరాచక పాలన కొనసాగిస్తుంటే రజాకారుల పాత్రను తెరాస మంత్రులు, ఎమ్మెల్యేలు పోషిస్తున్నారన్నారు. ఇలాంటి దాడులను సహించే పరిస్థితుల్లో బిజెపి పార్టీ లేదని, దాడులకు ప్రతి దాడులు తీవ్రస్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఈ దాడికి ప్రోత్సహించిన ఎమ్మెల్సీ కవితతో పాటు దాడికి పాల్పడ్డ వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మేకల శ్రీనివాస్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు సాయికృష్ణ గౌడ్, అసెంబ్లీ కో కన్వీనర్ అన్వేష్, సీనియర్ నాయకులు సందు రమేష్, దళిత మోర్చా ప్రధాన కార్య దర్శి కడ్తాల కృష్ణయ్య, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ దేశమోని పరశురాం, రమేష్ రాథోడ్, మెంటే శివకృష్ణ యాదవ్, శేఖర్‌రావు, ఎల్లయ్య, ఇమ్రాన్, భరత్, శివ, నాగరాజు, లక్ష్మణ్, బడా చందు, పాల్గొన్నారు.

ఇటిక్యాల, నవంబరు 19 ప్రభాతవార్త: ఎర్రవల్లి చౌరస్తాలో బిజెపి మండలశాఖ అధ్యక్షులు జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై తెరాస గుండాలు దాడి చేయడం కల్వకుంట్ల కుటుంబం వారి స్వార్థం కోసం పోలీస్ వ్యవస్థను వాడుకుని బిజెపి నాయకులపై దాడి చేస్తున్నారని కవిత వ్యక్తిగతంగా తీసుకుని టిఆర్ఎస్ నాయకులతో దాడులు చేయిస్తున్నారని రాజకీయపరంగా ఎదుర్కోవాలని కానీ ఇలా ఎంపి అరవింద్ నివాసంపై దాడిచేయడం పట్ల బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అదేవిధంగా బిజెపి పార్టీ పిలుపునిస్తే తెరాస గుండాలు బయట తిరగలేరని బిజెపి కార్యకర్తలు ప్రజాస్వామ్య పద్ధతిలో సహనంతో ఉన్నారని ఇలాంటి దాడులు ఏ పార్టీ కూడా చేయరాదని అలా చేస్తే సహించదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కెకె రెడ్డి, జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు కిశోర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, బూత్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, మహేష్, మునిందర్‌రెడ్డి, తిరుమలేష్, రాజు, వీరన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మహ్మదాబాద్, నవంబరు 19 ప్రభాతవార్త: మండలంలోని గాదిర్యాల గ్రామంలో శనివారం వరి కొనుగోలు కేంద్రాన్ని జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరి ధాన్యానికి అందిస్తున్న మద్దతు ధరను ప్రతి రైతు పొందాలని ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ఆరబెట్టుకుని వరి కొనుగోలు కేంద్రాల దగ్గరకు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రాములమ్మ, పంచాయతీ కార్యదర్శి హాజి, వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, రైతుబంధు అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఎపిఎం అనురాధ, మహిళా సంఘ సభ్య లు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిక్షపతి, ఉపసర్పంచ్ భీమయ్య, గ్రామ కమిటి అధ్యక్షులు హను మంతు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కౌకుంట్లలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దేవరకద్ర, నవంబరు 19 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కౌకుంట్లలో శనివారం 1977-78 ఏడాది స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకొన్న పూర్వ విద్యార్థులు పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. దాదాపు 44 ఏళ్ళ తరువాత వీరంతా స్థానికప్రభుత్వ ఉన్నత పాఠశాలఆవరణలో కలుసుకొని రోజంతా హాయిగా గడిపారు. పాత జ్ఞాపకాలను, చిలిపిచేష్టలను నెమరేసుకొ న్నారు. అనందంగా చాలారోజుల తరువాత కలసి భోసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హఖ్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్‌తో పాటు మాజీ సర్పంచ్ హరిగోపాల్, మాజీ ప్రధానోపాధ్యా యుడు జగదీశ్వర్‌లను సన్మానించారు.

పాఠశాలకు విరాళాలు అందజేత: పూర్వ విద్యార్థుల తరపున వారంతా తాము చదువుకొన్న కౌకుంట్ల పాఠశాలకు రూ.51 వేల నగదును విరాళంగా అందజేశారు. అలాగే కీర్తిశేషులు ప్రసన్నదేవి జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.10వేల నగదును కూడ ఆటవస్తువులకోసం విరాళంగా అందజేశారు. పాఠశాలలో కుట్టు మిషన్‌కోసం రూ.12వేల నగదును రఘుపతిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉమాపతి, ఉమాదేవి, బాలమణి, విమలాదేవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

దళితజాతి అభ్యున్నతికై అనేక సంక్షేమ పథకాలు

● ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఆగుపోగు కుమార్

వనపర్తి టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త: ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుభాషా పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు ఆగుపోగు కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని దళిత బస్తీలో బస్తీ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత బస్తీలోని ఇంటింటికి వెళ్లి ప్రధాని నరేంద్రమోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం దళితులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చేసిన మోసాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఆగుపోగు కుమార్ మాట్లాడుతూ నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాల ద్వారా దళితుల అభ్యున్నతి దిశగా పాటుపడుతున్నదని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటికి అందిండం జరిగింది. ప్రధాని నరేంద్ర మెదీ ఒక దళితుగు రామ్‌నాథ్ కోవింద్ ని రాష్ట్రపతిగా, ఒక ఆదివాసి జాతికి చెందిన మహిళ ద్రౌపది ముర్ముని రాష్ట్రపతిగా, కేంద్ర ప్రభుత్వంలో 15మంది క్యాబినేట్ మంత్రులుగా దళిత సామాజిక వర్గంవారికి నియమించి దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, జిల్లా ఉపాధ్యాక్షులు బండారు కుమారస్వామి, ఎజసీతారాములు, సీనియర్ నాయకులు కొమ్ము సామేలు, సంస్థాగత ప్రదాన కార్యదర్శి బుడ్డన్న, జిల్లా కార్యదర్శి బి.పరుశురాం, జిల్లా అధికార ప్రతినిధిగొర్లబాబు రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారపోగు సుబ్రమణ్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుబ్రమణ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాము, మామిళ్లపల్లి రాయన్న, విజయ్ సాగర్, బలమోని రాము తదితరులు పాల్గొన్నారు.

పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

కల్వకుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో భాగంగా పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా విజయదుర్గ, స్లం సమాఖ్య నుంచి మొహమూదా బేగం, కార్యదర్శిగా కనుకదుర్గ, స్లం సమాఖ్య నుంచి జ్యోతి, కోశాధికారిగా వరలక్ష్మి, అంజి, ఉపాధ్యక్షులుగా ప్రతిభ, మంజుభార్గవి, సహాయ కార్యదర్శులు బృందావనం, అనితలను చిటీ పద్ధతిల ద్వారా ఎన్నుకున్నారు. సమాఖ్య సర్వసభ్య సమావేశానికి మెప్మా డీఎంసీ రాజేష్, నాగర్‌కర్నూల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ శంకర్, కల్వకుర్తి ఐకేపీ ఎపీఎం శ్రీనివాస్, జిల్లా డీపీఎం సుధాకర్‌లు హాజరయ్యారు.

అభ్యాసనంలో వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

● ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి : కలెక్టర్ శ్రీహర్ష

పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

నారాయణపేట, నవంబరు 19 ప్రభాతవార్త: నారాయణపేట శ్యాసన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు అమలును జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. తరగతుల వారిగా విద్యార్థుల అభ్యసన స్థాయిలు పరిశీలించి, తొలిమెట్టు కరదీపికలు (మాడ్యులు), పాఠ్యపుస్తకం తరగతి గదిలో వినియోగించాలన్నారు. ఉపాధ్యాయుల తరగతి వారిగా బోధన పద్ధతులు పరిశీలించి, మెరుగైన విధానాలు అవలంబించాలని వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఉపాధ్యాయులు తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్ అమలును పూర్తిగా అవగాహన చేసుకుని, మాడ్యుల్ అనుసరించి అమలు పరచాలని విద్యా ప్రమాణాలు లోపిస్తే దానికి ఆయా ఉపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కావున పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తగు బోధన పద్ధతులు, సమయ పాలన పాటించాలని పాఠశాలలను సంబంధిత నోడల్ అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించి మెరుగైన ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. పరిశీలనలో డీఈఓ గోవిందరాజు, ఏఎంఓ విద్యాసాగర్, సీఎంఓ శ్రీనివాస్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై పరితపించిన మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ: మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

జడ్చర్లలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

ఊర్కొండ, నవంబర్ 19, ప్రభాతవార్త: దేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై పరితపించిన భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణ కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఊర్కొండ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి జడ్చర్లలో నిర్వహించిన ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌తో కలిసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి మొదటి మహిళా ప్రధానిగా సేవలందించి ఇప్పటికి పేద ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న దేవత ఇందిరమ్మ అని, ఆమె ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ఇచ్చిన భూములే ఇప్పుడు ఉన్నాయని, అప్పుడు పేద ప్రజలకు నిర్మించి ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే ఇప్పటికి గ్రామాల్లో దర్శనమిస్తున్నాయని ఆయన తెలిపారు. దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడిన వీరవనిత అని, ప్రతిపక్షాలచే సైతం షభాష్ అనిపించుకున్న మహా నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. గరిబీ అటావో అనే నినాదాంతో దేశంలో 90శాతం ప్రజలను తన దిక్కుకు తిప్పుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఆమెను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆమె బాటలో నడవాలనిఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఊర్కొండ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కంఠంవిజయుడు, మనోహర్‌రెడ్డి, ఆదినారాయణ, పైబాజ్, రాజు, కంఠం శ్రీశైలం, జగదీష్ ఉన్నారు.

కల్వకుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త: భారతదేశ తొలి ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరానగర్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చల్లా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం గరిబి అటావో, 20 సూత్రాల పథకాన్ని అమలు చేసిందన్నారు. 1971 బంగ్లాదేశ్ విమోచనాన్ని విజయవంతంగా సాధించిన సందర్భంగా అటల్‌బీహార్ వాజేపయి ఇందిరాగాంధీనిదుర్గమాతగా కీర్తించారని ఆయన గుర్తు చేశారు. దేశంలోనే అపరదుర్గాగా ప్రతిపక్ష నాయకులతో షభాష్ అనిపించుకున్న మహా నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఆమెను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆమె బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, కదీర్, శ్రీధర్‌రెడ్డి, పాండుగౌడ్, జంగయ్యగౌడ్, చిమ్ముల చంద్రకాంత్‌రెడ్డి, లింగయ్య, దామోదర్‌రెడ్డి, ఆంజనేయులుయాదవ్, బాలరాజు, అనిల్, పాండురెడ్డి, షాకేర్, శ్రీకాంత్, రాహుల్ తదితరులు ఉన్నారు.

ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి

గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం

● హాజరైన ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహం

గ్రంథాలయ సంస్థ నూతన డైరెక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యేలు

ఇటిక్యాల, నవంబరు 19 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థకు ఐదుగురిని కొత్త డైరెక్టర్లగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. అందులో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో నూతన డైరెక్టర్లుగా ఎంపికైన అరుణ, ప్రతాప్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, గుమ్మ గోవర్ధన్, లోకేశ్వర్‌రెడ్డి, సరేష్‌లు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహం, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రామన్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్లుగా ఎంపికైన వారు ఎమ్మెల్యేల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహాంలు మాట్లాడుతూ మంచి పుస్తకం మనిషి జీవితంలో మార్పు తెస్తుందని చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. మంచి పుస్తకాలు చదవడంవల్ల సమాజం పట్ల మార్పు వస్తుందని గ్రంథాలయాలలో ఎన్నో విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలలో మౌలిక వసతులు కల్పించేందుకు అభివృద్ధి కొరకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సమావేశంలో ఎమ్మెల్యే సతీమణి, సర్పంచ్ బండ్ల జ్యోతి, ఛైర్మన్లు, జడ్పీటిసిలు, ఎంపిపిలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైతు కష్టం తెలిసిన వ్యక్తి సీఎం కేసీఆర్

- పీఎసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఎసీఎస్ ఛైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

వెల్దండ, నవంబర్ 19, ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ రైతు కష్టం తెలిసిన వ్యక్తి కావడంతోనే అన్నదాతకు వెన్నుదండుగా నిలుస్తున్నారని పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం జీడిపల్లి, తోటపల్లి గ్రామాల్లోని రైతు వేధికల వద్ద పీఎసీఎస్ సహకార కేంద్రం సహకారంతో వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక గ్రామ సర్పంచ్‌లతో కలిసి పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను దళారులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయ అనుబంధ సంస్థలకు తెలంగాణ పుట్టిన ల్లుగా నిలుస్తుందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వరి కొనుగోలు బాధ్యత ఉన్నప్పటికి తెలంగాణ వడ్లను కొనుగోలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం కొర్రెలు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వ రైతాంగానికి ఇబ్బందులు కలిగిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ రూ.35వేల కోట్లను తీసుకొచ్చి రైతులు పండించిన చివరి పంట వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా జీడిపల్లి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత రన్ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఎసీఎస్ వైస్ చైర్మన్ శ్యాం, ప్రజా ప్రతినిధులు శంకర్‌నాయక్, రవీందర్‌రెడ్డి, ఏఈఓలు కీర్తి, బాలస్వామి, రైతుబంధు సమితి అధ్యక్షులు లక్ష్మణాచారి, పసుల రాజేష్‌రెడ్డి, గ్రామస్తులు కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

లింగాల, నవంబరు 19 ప్రభాతవార్త : తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని హెచ్ఎం శేఖర్ తల్లిదండ్రులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండడంతో తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాలలో నిర్వహించే పదవ తరగతి ప్రత్యేక తరగులకు హాజరయ్యేలా కృషి చేయాలని కోరారు. ఎస్ఎ1 మార్కులు గ్రేడింగ్ తరచు పాఠశాలకు అనుపస్థితి అయ్యే విద్యార్థుల వివరాలు సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం శేఖర్

పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంపై అవగాహన సదస్సు

కల్వకుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖర్ అధ్యక్షతన పాఠశాలలో నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమంపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని తరగతుల వారిగా వివరించారు. తెలుగు, గణితం, ఇంగ్లీష్ సామర్థ్యాల వారిగా మూల్యంకనం, ఇంటి పని గురించి వివరించారు. దాతలచే సేకరించిన రూ.23వేల నిధులతో తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాతలు ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కంచెలింగం మిద్దె సుల్తాన్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎస్ఎమ్‌సీ చైర్మన్ బాలనాగయ్య, పంచాయతీ కార్యదర్శి సురేష్ గౌడ్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పరుశరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మహబూబ్‌నగర్ పట్టణం న్యూమోతినగర్ 35వ వార్డులో కార్తీకమాసం ఆఖరి శనివారం శ్రీవర్షగిరి ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం

ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

ఖిల్లాఘనపురం, నవంబర్ 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం ఝన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. చీకటిలో ఉన్న దేశాన్ని మెరుపులు మెరిపించి ప్రకాశం జిల్లా వెలుగులు నింపిన మహిళా ధైర్యశాలి ఝాన్సీ లక్ష్మీబాయి అని కొనియాడారు. యుద్ధరంగాల్లో శత్రు సైన్యాలను చీల్చి చెండాడి భారతీయుల హృదయాల్లో ప్రేరణ జ్యోతులు వెలిగించిన గొప్ప వీరనారి అని అన్నారు. భారత దేశ స్వాతంత్ర ఉద్యమానికి ఊపిరి పోసిన వీరనారీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్ మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, నరేందర్, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ

**ఖిల్లాఘనపురం,

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

మహ్మదాబాద్,నవంబరు19 ప్రభాతవార్త: మండల కేంద్రంలో భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధి జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.ఎం నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధి 1966 నుండి 1977 వరకు వరుసగా మూడు పర్యాయాలు, 1980లో నాలుగో పర్యాయం ప్రధానమంత్రిగా పని చేశారని, ఆమె జవహర్‌లాల్ నెహ్రూ మొదటిసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగా జీతం లేకుండా పని చేసిన నిస్వార్థ నాయకురాలు అని

అచ్చంపేటలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గాంధిజీ విధానాలను అనుసరించి సామన్యులకు అర్థమయ్యే రీతిలో వారికోసం ఇరవై సూత్రాల పథకాన్ని రూపొందించి, వెట్టిచాకిరి చట్ట విరుద్ధమని ప్రకటించారన్నారు. 20 సూత్రాల పథకం ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తానని ఆమె ప్రతిజ్ఞ చేసి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన నాయకురాలు అని కొనియాడారు. కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఎంపిటిసి లక్ష్మిమోహన్, సీనియర్ నాయకులు అనంతయ్యగుప్తా, రాజేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య,యువజన నాయకులులక్ష్మికాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి,షఫి,వివిధగ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట,నవంబరు 19 ప్రభాతవార్త: మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధి జయంతి వేడుకలను శనివారం అచ్చంపేట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఇందిరాగాంధి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇందిరాగాంధి ప్రపంచంలోనే శక్తివంతమైన ఉక్కు మహిళగా,అత్యంత శక్తివంతమైన రాజకీయ నాయకురాలిగా పని చేశారన్నారు. దేశానికి సుస్థిర పాలన అందించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన నాయకురాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య యాదవ్, అమ్రాబాద్ ఎంపిపి శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్ గౌరీశంకర్, సీనియర్ నాయకులు కపిలవాయి శేఖర్, మహబూబ్ అలీ, రాఘవులు, ముత్యాలు, మల్లికార్జున్, రాజగోపాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజయ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్, మహేష్, కృష్ణనాయక్, అంజి, మహేష్ యాదవ్, మౌలానా, శ్రీకాంత్, మహిళా నాయకురాలు సుశీల తదితరులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యత కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

●మండల వ్యవసాయ అధికారి కృపాకర్‌రెడ్డి

మహ్మదాబాద్,నవంబరు 19 ప్రభాతవార్త: రైతువేదికలో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండలస్తాయి అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కృపాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యత కలిగిన ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు తేవాలని, తేమశాతం 17 శాతం ఉండాలని సూచించారు. తాలు, రంగు మారిన ధాన్యం, ఇతర మలినాలు నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండాలని సూచించారు. ధాన్యం తూకమైన వెంటనే రైతులు తగు రశీదును కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నుండి పొందాలని సూచించారు. ఎపిఎం అనురాధ మాట్లాడుతూ రైతులు నాణ్యత కలిగిన ధాన్యం తీసుకువచ్చి కొను గోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలని కోరారు. అనంతరం జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని క్వింటాలుకు రూ.2060 ప్రభుత్వం రైతు ఖాతాల్లో జమచేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు డిజిటల్ కాంటాలు,టార్పాలిన్ కవర్లు, సుతిలి వంటి ప్రభుత్వం నిర్దేశించిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. రైతులకు వరిధాన్యం కొనుగోలులో ఏవైనా సమ స్యలు ఉన్నట్లయితే సంబంధిత సిసిలు/ ఏఈఓలు/ఎపిఎం వ్యవసాయ శాఖ లేదా పౌర సరఫరాల శాఖ అధికారులను సంప్ర దించాలని తెలిపారు.కార్యక్రమంలో మండలజడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి,మండల వ్యవసాయఅధికారి కృపాకర్‌రెడ్డి, ఎపిఎం అనురాధ,వైస్ ఎంపిపి ఈశ్వరయ్యగౌడ్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతుబంధు సమితి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా ప్రతినిధులు

ఘనంగా బతుకమ్మ సంబరాలు

దేవరకద్రలో బతుకమ్మలను తీసుకవస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

దేవరకద్ర,నవంబరు 19 ప్రభాతవార్త: దేవరకద్రలోని వెంకటసాయి కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యూకేషన్(బిఈడి)లో బతుకమ్మ సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. డ్రామా మరియు ఆర్ట్ ఇన్ ఎడ్యూకేషన్‌లో భాగంగా ఈ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో రకరకాల బతుకమ్మలను విద్యార్థులు తయారుచేసి సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. కోలాటాలు,ఆటపాటలతో సందడి చేశారు. రంగోలి,ముగ్గులను వేసి సంబరాలను నిర్వహించారు. దీంతో కళాశాల ప్రాంతం బతుకమ్మలతో మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్ పాల్ వెంకటయ్య,ఉపాధ్యాయులు నరసింహ్మ, దామోదర్,కురుమూర్తి,శేఖర్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

డోకూర్‌లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

దేవరకద్ర,నవంబరు 19 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం డోకూర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో శనివారం కౌకుంట్ల ఏపిజివిబి శాఖ అధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నాగేందర్,ఫీల్డ్ ఆఫీసర్ మాధవరెడ్డి,ఎఫ్ఎలసి కౌన్సిలర్ సురేశ్‌రెడ్డి,ఉపాధ్యాయులు,కళాజాత బృందం భ్యులు ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇంటి దగ్గర చదువుకునేలా తల్లిదండ్రులు చూడాలి

గండీడ్,నవంబరు 19 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి స్కూల్లోనే కాకుండా ఇంటి దగ్గరికి వెళ్లాక కూడా వారు చదువుకునే విధంగా తల్లిదండ్రులు చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంగోపాల్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని కొంరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో టీచర్లు బోధించే బోధనతో పాటు అదనంగా పిల్లలు స్కూల్ దగ్గర చదువుకున్న విధంగా ఇంటి దగ్గర కూడా చదువుకోవాలని దీని గురించి తల్లిదండ్రులు కూడా చొరవ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా చొరవ చూపాలని అన్నారు. గ్రామస్తుల సహకారం తప్పకుండా అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంగోపాల్,ఉపాధ్యాయులు వెంకటశర్మ,హీరాలాల్ రాథోడ్, కృష్ణయ్య, రాములు, అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

దేవరకద్ర, నవంబరు 19 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు.పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మ వారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఘనంగా కుంకుమార్చన: దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహా మంగళ హారతి, ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం

ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

గండీడ్, నవంబరు 19 ప్రభాతవార్త : ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడిని ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు శనివారం గండీడ్ మండల పార్టీ అధ్యక్షులు ప్రభునాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ లోక్‌సభ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్లమెంట్ సభ్యుడి ఇంటిపై రాళ్లతో దాడి చేసి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడాన్ని అలాగే దేవుడి గదిలో ఉన్న వస్తువులను చిందర వందరగా చేయడం సిగ్గుచేటన్నారు. దాడులు చేసిన వారిపై, దాడికి కారణమైన కల్వకుంట్ల కవితమ్మపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అధికారులు నిస్పక్షపాతంగా వ్యవహరించాలని లేని పక్షంలో భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమీక్షించాల్సి ఉంటుందన్నారు. టిఆర్ఎస్ నాయకుల తీరు అపహాస్యం చేసేదిగా ఉందన్నారు. దీనికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి కెసిఆర్ వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే ధర్మపురి అరవింద్‌కు, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. కెసిఆర్ కుటుంబం రోజు రోజుకు ప్రజల్లో వారిపై గ్రాఫ్ పడిపోతున్నందున నిరాశ, నిస్పృహలకు లోనవుతూ కిరాయి గుండాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. కిరాయి గుండాల దాడులకు భయపడేది లేదని తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం వెనుదిరిగేది లేదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోకుంటే రాష్ట్రంలో టిఆర్ఎస్ నాయకులకు తీవ్ర ప్రతిఘటనలు ఎదురవుతాయన్నారు. టిఆర్ఎస్ నాయకులు, మంత్రులు ప్రజల్లో తిరగలేక అసహనంతో, నిస్సహాయ స్థితిలో ఇలాంటి దాడులకు పూనుకోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరహరిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఆలేటి నర్సింలు, కార్యదర్శి మల్లయ్య, బాలరాజ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చాకలి బాలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కాకి నరేష్, శక్తి కేంద్రం ఇంఛార్జి గొడుగురాములు, చంద్రయ్య, అభిషేక్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పునుంతల,నవంబరు 19 ప్రభాతవార్త : బిజెపి నాయకులు, నిజామాబాద్ ఎంపి ధర్మాపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ నాయకులు దాడిచేసి ఇంటిని ధ్వంసం చేయడానికి కారకురాలైన ఎంపి కవిత దిష్టిబొమ్మను శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో దిష్టిబొమ్మను చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వావిలాల రమేష్, జిల్లా నాయకులు సైదులు యాదవ్, కాకునూరి బ్రహ్మాచారి, మండల ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, ఎల్లయ్య యాదవ్, చీమర్ల శివకుమార్, పాత్కుల శేఖర్, గణేష్, మహేష్,అనిల్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

మొల్గర కాజ్‌వే మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

ఉప్పునుంతల,నవంబరు 19 ప్రభాతవార్త: రెండు నియోజకవర్గాలలోని మూడు మండలాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే మొల్గర, ఉల్పర కాజ్‌వే వెంటే మరమ్మతు చేపట్టాలని అచ్చంపేట బిజెపి నాయకులు శ్రీకాంత్ భీమా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేముల నరెందర్‌రావులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులకు అభివృద్ధిపట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని గతంలో చేపట్టిన మరమ్మతులను మొక్కుబడిగా చేయడంతో ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు కాజ్‌వే పూర్తిగా దెబ్బతిందని దీంతో అచ్చంపేట, కల్వకుర్తి వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మొల్గర, ఉల్పర కాజ్‌వేను మార్చి హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని వారు డిమాండ్‌చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోకపోతే బిజెపి పార్టీ తరపున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వారితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు వావిలాల రమేష్, ప్రధాన కార్యదర్శి మహేష్‌యాదవ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్పర, మొల్గర వద్ద దెబ్బతిన్న కాజ్‌వేను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు శ్రీకాంత్ భీమా

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గండీడ్,నవంబరు 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలో భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధి జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారావు, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలునునిత, స్థానిక ఎంపిటిసి బాలయ్య, జితెందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి ఎం.ఆశన్న, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ బాలస్వామి,హనుమయ్య,మహ్మద్ భాషా,కొండారెడ్డి, మల్కయ్య, రాంరెడ్డి, చుక్కనర్సింలు,కొమ్ము అనిల్,మైబు, వీరన్న,వెంకట్‌రెడ్డి, మాసయ్య పాల్గొన్నారు.

దేవరకద్ర,నవంబరు 19 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో శనివారం భారతమాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్రలోని కాంగ్రేస్ పార్టీ కార్యలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ ప్రసంగించారు. పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప ప్రజా నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో టీపీసీసీ ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు,నాయకులు నరసింహ్మారెడ్డి,ఖాజామైనద్దీన్,మల్లేష్,గణేశ్,రాములు,రామాంజనేయులు,వెంకటయ్య,నరేశ్,సలీం,శివకుమార్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి మెరుగైన వైద్యం కొరకు హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం

అచ్చంపేట,నవంబరు 19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి వారి సంక్షేమంతో పాటు వారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు గ్రాండ్‌హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట ఆర్టీసి డిఎం రాజశేఖర్ అన్నారు. శనివారం అచ్చంపేట డిపో పరిధిలో ఏర్పాటు చేసిన గ్రాండ్‌హెల్త్ ఛాలెంజ్‌ను అచ్చంపేట పోలీస్ శాఖ సిఐ అనుదీప్ చేతుల మీదుగా ప్రారంభించారు. సంస్థలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి,కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని డిఎం కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట సిఐ అనుదీప్‌తో పాటు డిఎం రాజశేఖర్, ఆర్టీసి సిఐబాబునాయక్, కార్మికనాయకులు శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.

జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి

ఉప్పునుంతల,నవంబరు 19 ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించనున్నట్లు దేవ దారి కుంట సర్పంచ్ పర్వతాలు నాయక్(బొట్టు) అన్నారు. శనివారం ఆయన అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమగ్ర భాగస్వామ్య ప్రణాళికపై జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఎంపిక ప్రక్రియ ప్రణాళిక ప్రకారం ఎంపిక చేయడం జరుగుతుందని, రైతులు, కూలీలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ గ్రామ సభలో సర్పంచ్ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ సుఖజీవన్, పంచాయతీ కార్య దర్శి రవూఫ్, ఉపసర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు మల్లయ్య,వార్డు సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ పర్వతాలు

ఘనంగా ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవ ర్యాలీ

ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

కోయిల్‌కొండ,నవంబరు19 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కోయిల్‌కొండలో శనివారం ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవ ర్యాలీని గ్రామ సర్పంచ్ బి. కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈర్యాలీ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నుండి విద్యార్థులతో ర్యాలీ ప్రారంభమై స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛతా రన్, స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి జగన్‌గౌడ్, ఉపసర్పంచ్ ఖాజా నవాజ్,మండల కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజా, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

అమరచింత,నవంబర్ 19 ప్రభాతవార్త: కేజీబీవీ పాఠశాల హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరపరా చేస్తున్న నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆత్మకూర్ జూనియర్ సివిల్ జడ్జి శిరీష అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పామిరెడ్డి పల్లి శివారులోని కేజీబీవీ పాఠశాలను అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యను ,భోజనంతో పాటు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ హాస్టల్‌లో వంట గదులు, మరుగుదొడ్లు నీటి కొలాయి దగ్గర పరిశుభ్రత లేకపోవడం పట్ల అసహపం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని అలాగే హాస్టల్ చుట్టు ప్రహారీ గోడను పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. సివిల్ జడ్జి వెంట అధికారులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేస్తున్న ఆత్మకూరు సివిల్ జడ్జి

గరిబోళ్లకు అండ... డీఎన్ఆర్..

ఊర్కొండ,నవంబర్ 19, ప్రభాతవార్త:ఊర్కొండ మండల ప్రజలను ఎల్లవేళలా ఆదుకుంటూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందు కొచ్చి గరిబోళ్లకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాష అన్నారు. శనివారం ఊర్కొండ మండలం రేవల్లి గ్రామానికి చెందిన రొడ్డ మైసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాష, డీఎన్ఆర్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహయ సహకారాలు అందించడమే డీఎన్ఆర్ లక్ష్యమన్నారు. మండల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పాటునిస్తున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో రేవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెలువలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి వెంకటయ్య, లక్ష్మయ్య, నీలయ్య, జంగయ్య, రాములు, లింగమయ్య, కృష్ణయ్య, శేఖర్, సభ్యులు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎంపీ అరవింద్ ధర్మపురి ఇంటిపై దాడిని ఖండించాలని బీజేపీ అమరచింత శాఖ ఆధ్వర్యంలో రాస్తారోకో...

అమరచింత,నవంబర్ 19 ప్రభాతవార్త: నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ కవిత వర్గీయులు జరిపిన దాడికి నిరసనగా బీజేపీ అమరచింత శాఖ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మేర్వరాజు, జిల్లా నాయకులు మరాటి అశోక్ కుమార్, నరాల నారాయణ, భీమిరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పరిపాలిస్తుందని దాడులతో నిరంకుశత్వంతో ప్రతిపక్ష పార్టీలపై అదేవిధంగా ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులపై కూడా వరుస దాడులు చేస్తూ అరాచక పాలన అందిస్తుందని దానిలో భాగంగానే నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై మహిళలు ఉన్న సమయంలో దాడి చేయడం టీఆర్ఎస్ గుడా రాజకీయాన్ని తలపిస్తుందని, అరవింద్ ఇంటిపై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు కార్యక్రమాలు చేపడతామని తెలుపుతూ అరాచక శక్తులను ఎదుర్కొని బీజేపీ ముందుకు సాగుతుందని అధికార గర్వంతో చెలరేగిపోతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపి ప్రజల మన్నలను పొందుతూ బీజేపీ పార్టీ భవిష్యత్తులో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల నాయకులు రూరల్ అధ్యక్షుడు హరీష్, రంజిత్ కుమార్ రెడ్డి, తులసి రామ్, మన్యప్ప రెడ్డి, జగన్నాధం, పారుపల్లి సురేష్, రామలింగం, నరసింహులు, హరీష్, అనిల్ కుమార్, రవి, వంశీ, తదితరులు, పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

మృతుడి కుటంబానికి పలువురు ఆర్థిక సహయం

వెల్దండ, నవంబర్ 19, ప్రభాతవార్త:మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన మేస్త్రీ రామచంద్రయ్య అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ రూ.4వేలు, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులు నాయక్ రూ.5వేలు, కొండలుయాదవ్ రూ.3వేలు చొప్పున ఆర్థిక సహయం అందించారు. వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిని కడారి గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహయాన్ని అందించారు. కార్యక్రమంలో కడారి శ్రీనివాస్‌యాదవ్, నాగరాజుగౌడ్, అంజియాదవ్, జంగయ్య, చంద్రయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహయం అందజేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే మిస్సింగ్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేసిన వీపనగండ్ల మండల కాంగ్రెస్ నాయకులు..

వీపనగండ్ల,నవంబర్ 19 ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి గత 36రోజులుగా నియోజకవర్గంలో ఎక్కడా కనబడటం లేదని వీపనగండ్ల మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, రైతు కిసాన్ సంఘం నాయకులు వెంకట్ రెడ్డి, వీపనగండ్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, వార్డు మెంబర్ దయ్యపు ఎల్లయ్య ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ను విడుదల చేసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అక్టోబర్ 26న ప్రగతి భవన్ కు తీసుకెళ్లారు ఆనాటి నుండి నేటి వరకు ఎమ్మెల్యే నియోజకవర్గానికి కూడా రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే బయటికి రానివ్వకుండా కేసీఆర్ వారిని ఖైదీలుగా ప్రగతి భవన్ లోనే ఎందుకు నిర్భందించారో చెప్పాలని వారు కోరారు. ఎమ్మెల్యే బయటికి వస్తే టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసికట్టుగా చేస్తున్న నాటకాలు, నీచరాజకీయాలు ప్రజలకు తెలుస్తాయని కేసీఆర్ భయపడుతున్నారా ఎమ్మెల్యే ను కాపాడి తిరిగి నియోజకవర్గానికి తీసుకురావాలని పోలీసులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహా, ఆంజనేయులు, బత్తుల శివ, రుద్రయ్య, రామకృష్ణ, సాయిరెడ్డి, వంశీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ను విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎస్ఐటీ విద్యార్థికి ఆర్థిక సహయం అందజేసిన ఐక్యత ఛైర్మన్

వెల్దండ, నవంబర్ 19, ప్రభాతవార్త:చదువాలనే పట్టుదల ఉంటే విజ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదని, అది అందరి సొత్తు అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేం దర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బెనర్జి తన చిన్నతనంలోనే బోన్ క్యాన్సర్‌కు గురై తన కాలిని కోల్పోయాడు. తండ్రి అనారోగ్యానికి గురై మంచానికి పరిమితం కావడంతో తల్లి కూలి పనులు చేస్తూ ఓ ప్రక్క కుటుంబాన్ని పోషిస్తూ మరో ప్రక్క కుమారుడిని ఉన్నతంగా చదివించింది. తల్లి కష్టాన్ని వృధా చేయకుండా బెనర్జీ వరంగల్‌లోని ఎస్ఐటీ కళాశాలలో సీటు సంపాదించాడు. చదువులకు ఆర్థిక ఇబ్బందులు తోడవ్వడంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్పందించి రూ.10వేల ఆర్థిక సహయం అందించారు. చదువును మధ్యలో నిలిపివేయకుండా చదువును కొనసాగించాలని, భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని భరోసానిచ్చారు. చదువులో ఉన్నతంగా రాణించి పలువురికి ఆదర్శంగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గన్నోజు సత్యంచారి, మాజీ సర్పంచ్ శ్రీరామ్, నెంట రాజు, ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, రాఘవేందర్, తిరుపతి, కొండల్, చంద్రశేఖర్, రాహుల్, మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహయం అందజేస్తున్న దృశ్యం

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..

పెబ్బేరు,నవంబర్ 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సుభాష్ చౌరస్తాలో భారతరత్న, మాజీ ప్రదానీ ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నావాళి అర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బ్యాంకుల జాతీయికరణ చేసిన బీదలకు ఆర్థిక ఫలాలు అందేలా చేసారని గరిబీహఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దుల విజయ్‌వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గరీబీ హఠావో అనే నినాదంతో ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించిందని 1968 జాతీయ విద్యావిధానం తీసుకువచ్చి విద్యారంగాన్ని డెవలప్‌మెంట్ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా యూత్ నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్‌లు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, జిల్లా మైనార్టీ నాయకులు షకీల్, ఎస్సీ సెల్ నాయకులు సర్వేశ్, టౌన్ యూత్ అధ్యక్షులు రణధీర్ రెడ్డి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శివా రెడ్డి, నరసింహ నాయుడు, గంధం సునిల్, గోఖరి, జి.నరసింహ గౌడ్, ఈశ్వర్, బొట్ట శ్రీను, శంకర్ నాయుడు, వినయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు హేమంత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ఎండి సాధీక్, గంధం అంజి, పర్సా శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలి..

వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19 ప్రభాతవార్త: పాఠ్యపుస్తకాలలోనే కాకుండా గ్రంథాలయ పుస్తకాలను చదవడం ద్వారా మరింత విజ్ఞానాన్ని సంపాదించవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం 55వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. విజ్ఞానం పెరగాలంటే కేవలం పాఠ్య పుస్తకాల ద్వారానే కాక ఇతర చారిత్రక పౌరాణిక సామాజిక గ్రంథాలను చదవడం ద్వారా మరింత విషయ పరిజ్ఞానం పెంపొందిచుకోవచ్చునని మంత్రి సూచించారు. ప్రతి రోజు కొత్త విషయాలను తెలుసుకోవాలంటే పుస్తక పఠనం అవసరమన్నారు. కొంతమంది అనుభవం ద్వారా తెలుసుకుంటారని మరి కొంత మంది పుస్తక పఠనం ద్వారా తెలుసుకుంటారని మంత్రి తెలిపారు. ఒక పుస్తకం రచించాలంటే రచయిత ఎంతో శ్రమ పడాల్సి వస్తుందని తాను రాసిన పుస్తకం 10మంది చదివి విజ్ఞానం సంపాదించుకున్నా నాడే అట్టి రచయితలకు మంచి పేరు వస్తుందని అన్నారు. అన్ని విషయాలు అందరికి చెప్పలేరు అందుకే పుస్తక రూపంలో మనకు రచయితలు కవులు అందిస్తున్నారని వాటిని మనం సద్వినియగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ ఉద్యమంలో ముఖ్యులు వట్టికోటఆళ్వారు స్వామి అని అనంతరం గ్రంథాలయ ఏర్పాటుతో మన జిల్లాలో పల్లెర్ల రామ్మోహన్ రావు, సురవరం ప్రతాప్ రెడ్డి లాంటి కవులు రచించిన పుస్తకాలు కోకొల్లలు అన్నారు. విద్యార్థి జనరల్ నాలెడ్జ్ నేర్చుకున్నప్పుడు పాఠ్యపుస్తకాలలో అవగాహన కలుగుతుందని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పుస్తకాలు ఏర్పాటు చేయడం వల్ల పాఠకుల సంఖ్య పెరుగుతుందని మంత్రి తెలిపారు. అనంతరం విద్యార్థులకు మంత్రి బహుమతులు పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ లక్ష్మయ్య, జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, ప్రేమనాథ రెడ్డి, డీపీఆర్ఓ రషీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

విజ్ఞానం పెరగాలంటే పాఠ్యపుస్తకాలతో పాటు పౌరాణిక, సామాజిక గ్రంథాలను కూడా చదవాలి.. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

ఎంపీ ఇంటిపై దాడిని ఖడించిన వనపర్తి బీజేపీ నాయకులు..

రాజీవ్ చౌక్,నవంబర్ 19 ప్రభాతవార్త: వనపర్తి రాజీవ్ చౌక్‌లో బీజేపీ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన వనపర్తి బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు రామ్మోహన్ అధ్యక్షతన వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు ఉండాలి కానీ భౌతిక దాడులు చేయడం దారుణమని దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో ధర్మపురి అరవింద్ యొక్క అమ్మ 70 సంవత్సరాల వృద్దురాలని వృద్దురాలిని కూడా చూడకుండా దాడి చేశారని ఇంట్లో పని మనిషి పై కూడా దాడి చేశారని ఇంట్లోనే దేవుడి గుడిలో దేవుని పటాలను కూడా ధ్వంసం చేశారని మూర్ఖత్వపు పని సంసాఫిక శక్తుల పని దీనికి అంతటి కారణం ముఖ్యమంత్రి కూతురు కవిత ని ధర్మపురి బీజేపీ ఎంపీ ఎప్పుడైతే కవిత నిజామాబాద్ ఎంపీగా ఓడించాడో ఆనాటి నుండి జీర్ణించుకోలేకపోతోందని ముఖ్యమంత్రి తండ్రి ఉండి నేను ఓడిపోవడం ఆవేదనకు గురై అనేక అప్రసాత్వాన్ని చేస్తుందని అన్నారు. ఒక మహిళ అయి ఉండి లిక్కర్ స్కాంలో ప్రపంచం మొత్తం అలజడి లేపుతున్న అంశం ప్రెస్ స్టేషన్‌లోకి గురై ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షల కోట్ల సంపద దోచుకున్న కుటుంబాన్ని ఎవరు ప్రశ్నించరని అనుకున్నారు బీజేపీ అడుగడుగున ప్రశ్నించే గొంతుక చూసి ఓర్వలేక భౌతిక దాడులు చేస్తున్నారని ఇటువంటి దాడులకు బీజేపీ భయపడే సమస్యలేదని జైలుకు ఇంటికి పోయే సమయం ఆసన్నమైందని ఆరిపోయే ముందు దీపం వెలుగుతుందని ఇలాంటిటీఆర్ఎస్ పార్టీ పరిస్థితి అని ఆయన అన్నారు. ఒక మహజాళా కవిత తెలంగాణ రాష్ట్రంలో మహిళా డాన్‌గా వెలుగుతూ అనేక అక్రమ లావాదేవీలు నడుపుతుందని తీవ్రంగా విమర్శించారు. రాజకీయ వ్యవస్థకు మాయని మచ్చగా టీఆర్ఎస్ పార్టీ చేస్తుందని టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికలు నైతిక విలువలు మంట కలిపారని కోట్లాది డబ్బులు ఉంటేనే రాజకీయం లేకపోతే సాధ్యం కాదన్న విషయాన్ని టీఆర్ఎస్ పారీట నేర్పిందని అన్నారు. మంచి పనులు చేసప్రజలను ఓట్లు అడగాలి కానీ డబ్బులు ఇచ్చి టీఆర్ఎస్ పార్టీ ఓట్టు అడిగే సంస్కృతి తీసుకొచ్చారని ఓట్లకు డబ్బులు ఇచ్చిన వాడు తెలంగాణ సంపదను దోచుకుపోవడం ఖాయమని అందుకే నేడు తెలంగాణ సంపద మొత్తం వారి కుటుంబానికి జమ చేసుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, బుడ్డన్న, జిల్లా ఉపాధ్యాక్షులు సీతారాములు, సమిత్ర, రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, బండారు కుమరాస్వామి, జిల్లా కార్యదర్శి పరుశురాం బొడ్డుపల్లి పద్మమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి సూగూరు రాములు, రాయన్న సాగర్, పట్టణ ఉపాధ్యాక్షులు విక్రమ్, జిల్లా అధికారి ప్రతినిధులు సామెన్, బాబురావు, మీడియా సెల కన్వీనర్ బచ్చు రాము,యువ మోర్చ అధ్యక్షుడు అనుజ్ఞ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు కరీం, మహిళా మోర్య అధ్యక్షురాలు కల్పన, మంగమ్మ, యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, యువమోర్చ ఉపాధ్యాక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదిరి మధు, సీనియర్ నాయకులు బొడ్డుపల్లి వెంకటేష్, దాసరాజు ప్రవీణ్, జ్ఞానేశ్వర్, పికిలి వెంకటేష్, ఐటీ సెల్ కన్వీనర్ విజయ్, ఖలీల్, మహేందర్, మహేష్, వినోద్, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

కెనాల్ పనులను అడ్డుకున్న బొల్లారం రైతులు..

వీపనగండ్ల,నవంబర్ 19 ప్రభాతవార్త: సింగోటం గోపల్‌దిన్నె లింకు కెనాల్ పనులు జరగకుండా రైతులు శనివారం అడ్డుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్టు లింకు కెనాల్ మొదలుపెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు రైతులకు ఆ కాలువలో పోతున్న బొల్లారం గ్రామానికి చెందిన 55మంది రైతుల పొలాలు 60ఎకరాలు భూమిలో పోతున్నాయని అయితే ఇప్పటి వరకు తమకు ప్రభుత్వం ఎంత నష్టపరిహారం ఇస్తున్న విషయం తెలియజేయడం లేదని అదేవిధంగా భూమి ఎవరెవరిది ఎంత పోయింది అని కూడా నోటీసులు ఇవ్వలేదని అవి ఏమీ లేకుండా కాంట్రాక్టర్ ఇష్టమొచ్చినట్లు కాలువలు తోవుతున్నాడని అందులో తాము వ్యవసాయం చేసుకుంటున్న పంటలు భూమి పోయి తాము నష్టపోవడం జగుతుందని ఆ గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. 602 సర్వే నెంబర్‌లు కావలి కురుమయ్య తండ్రి బాలయ్య,దయ్యపు చిన్న రాఆములు పొలము పోగా 605లో మండల కురుమయ్య, చింతకుంట కురుమయ్య, గడ్డ ఈశ్వరయ్య పొలాలో పోగా 394లో కావలి కురుమయ్య తండ్రి శ్రీనివాసులు నాగేంద్రం తదితర రైతుల పొలాలు పోతున్నాయని వారు అడ్డుకున్నారు. గతంలో సింగోటం గ్రామంలో వివిధ గ్రామాల రైతులను ఎమ్మెల్యే పిలిచి మాట్లాడడం జరిగిందని అప్పుడు ఒక్కొరికి ఎకరా చొప్పున ఏడు లక్షల50 వేల వరకు ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పిచడం జరుగుతుందని చెప్పారు అని రైతులు తెలిపారు. ప్రభుత్వం రూ.5లక్షల85వేలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ ద్వారా వచ్చిన అధికారులు ఆర్డీఓ తదితరలు చెప్పడం జరిగిందని ఆ రేటుకు మేము అంగీకరించలేదని వారు తెలిపారు. అయితే ఎకరాకు రూ.17లక్షల చొప్పున డిమాండ్ చేయడం జరిగిందని కలెక్టర్ ని ప్రభుత్వ అధికారులు కానీ ఆ రేటుకు సమతించకపోగా భూములలో యంత్రాలు పెట్టి కాల్వలు తీయడం జరుగుతుందని ఇది ఎంతవరకు సమంజసం అని వారు వాపోయారు. 2021లో ఏప్రిల్ నెలలో రైతులకు తగు రేటు నిర్ణయించి ప్రభుత్వం నుండి పరిహారం తక్షణమే ఇప్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు అది ఎలాంటిది లేదని తక్షణమే మా పొలాలు పోతున్న వాటికి నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

పనులను అడ్డుకున్న బొల్లారం రైతులు..

నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం..

వనపర్తి టౌన్,నవంబర్ 19 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ అచలభారత మహాసభల గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ డిసెంబర్ 13నుండి 16 వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాల పురిటిగడ్డ అయినా ఉస్మానియా యూనివర్సిటీ ఈ మహాసభలకు వేదిక కానుందని, ప్రస్తుత కేంద్ర పాలకులు విద్యనే అంగడి సరుకుగా మార్చుతున్నారని, అనగారిన పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని మండిపడ్డారు. సిలబస్ మార్పు చేసి మతత్వ విధానాలు, మూఢనమ్మకాలు పెంచేలా మార్పులు చేస్తున్నారని కావున భవిష్యత్తు భారతదేశానికి నిర్మాణానికి విద్యార్థి పోరాటాలకు వేదిక కానున్న ఎస్ఎఫ్ఐ 17వ అచలభారత మహాసభలు నాలుగు రోజులపాటు హైదరాబాద్ నగరంలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈమహాసభల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు సవాళ్ల మీద చర్చించి నూతన భవిష్యత్తు విద్యార్థి ఉద్యమానికి కార్యచరణ రూపొందించనున్నామని తెలిపారు. మహాసభల జయప్రదానికై విద్యార్థులు అధజక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈమహాసభల గోడపత్రిక విడుదల కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అవినాష్, శరత్, శివ, మల్లేష్, అజిత్, అశోక్, జగన్, కార్తీక్, విజయ్, అరుణ్, అజయ్, రాఘవేంద్ర, సతీష్, గణేష్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పెద్దగూడెం గ్రామంలో సర్పంచ్ కొండన్న ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ..

గ్రామంలో స్వచ్ఛతపై అవగాణ కల్పిస్తున్న దృశ్యం

వనపర్తి రూరల్,నవంబర్ 19 ప్రభాతవార్త: వనపర్తి మండల పరిధి లోని పెద్దగూడెం గ్రామంలో స్వచ్ఛత ర్యాలీని సర్పంచ్ కొండన్న ఆధ్వర్యంలో నిర్వఇంచారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండన్న మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష ఆదేశాల మేరకు గ్రామంలో మరుగుదొడ్లు ఆవశ్యకత గురించి కార్యక్రమం కొరకు స్వచ్ఛత ర్యాలీని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో వాడవాడలా తిరిగి మురుగుదొడ్ల పై అవగాహన ప్రజలకు కలిగేలా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం...

వెల్దండ,నవంబర్19,ప్రభాతవార్త:గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎంపీడీఓ మోహన్‌లాల్, సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి అని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు ధరి చేరవని, ఇల్లును ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అనేక రకాలుగా కృషి చేస్తుందన్నారు. అంతకు ముందు గ్రామంలో విద్యార్థులతో కలిసి స్వచ్ఛతపై స్వచ్ఛత రన్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి, ఈజీఎస్ సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్ మాసమ్మ, మేర్లిన్, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛత రన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..

శ్రీరంగాపూర్,నవంబర్ 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాన్యశ్రీ ఉక్కు మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 105 వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చి పేదలకు భూములు పంచే చట్టాన్ని తెచ్చారని, బ్యాంకులను సామాన్య మానవునికి అందుబాటులో తీసుకొచ్చినటువంటి ఘనత, మహిళలు దేనిలో తక్కువ కాదని మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశాన్ని పాలించి ప్రపంచ దేశాల్లోనే గుర్తింపు పొందిన వీరవనిత అని కొనియాడారు. ఇప్పుడు ఉండేటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కులాలు, మతాలు వారి సొంత ఆర్థిక స్వలంబని కొనసాగిస్తూ ఉన్నాయని ఎన్నికలు వచ్చినప్పుడు తైలాలు పెట్టి ప్రజలను ఓటు వేయించుకుంటున్నారని నిజంగా ప్రజారాజ్యకపాలన జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, మండల రైతు కాంగ్రెస్ అధ్యక్షుడ